# బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి




మన తెలంగాణ/జోగిపేట : జోగిపేట, అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని మంత్రి దామోదర్ ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సోమవారం జోగిపేట పట్టణంలో పర్యటించారు. అనంతరం పట్టణంలో ఆర్ అండ్‌బీ, ఇరిగేషన్, పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి అప్రోచ్‌రోడ్డు నిర్మాణమునికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులను బాగు చేయాలన్నారు. అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణం పూర్తియితే మెదక్ జిల్లాలోని చిలప్‌చెడ్, సంగారెడ్డి జిల్లాలోని హత్నూర, అందోల్ నియోజకవర్గాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. మక్తక్యాసారం, గార్లపల్లి, కుసులూరు గ్రామాల రహదారి నిర్మాణం పనులు పురోగతిపై మం త్రి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులు, విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆర్అండ్‌బీ ఎస్‌ఈ వసంత్‌నాయక్. డిఈ రవిందర్, ఏఈఈ శశాంక్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్‌పార్క్‌ను సందర్శించిన జగ్గారెడ్డి, నిర్మల

▶▶ 30న ఆర్కిటెక్చర్లతో సమావేశం



మన తెలంగాణ/సంగారెడ్డి బ్యూరో : రాజీవ్ పార్క్ అభివృద్ధికి 3 కోట్లు మంజూరు అయ్యాయని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టి జీఐఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి లోని రాజీవ్ పార్కును వారు సందర్శించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 2004 ఎమ్మెల్యే అయిన తర్వాత 2005లో బొబ్బిలి కుంటకు ఆనుకుని ఉన్న స్థలం లో రాజీవ్ పార్క్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి , రోశయ్య, కిరణ్ కుమార్‌రెడ్డిల హయాంలో పనులు జరిగి పూర్తయ్యాయి. సమైక్య రాష్ట్రంలో పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ పార్క్‌లో మ్యూజికల్ ఫౌంటేన్, చిల్డ్రన్ పార్క్, ప్లే ఏరియా ఏర్పాటు చేశాను. 2014 నుండి 2018 వర కు పార్క్ కుంటుబడి పోయింది. చాలా మంది ఈ విషయంలో కాంప్లెంట్ చేసినప్పటికీ, ప్రభుత్వం మనది కాదు, ఎమ్మెల్యేగా లేను కాబట్టి ఏమి చేయలేకపోయాను. నేను మొన్న ఎన్నికల్లో ఓడిపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి నిధులు తీసుకువస్తునాను. నియోజకవర్గం లో పనులు జరగడం కోసం ప్రోటోకాల్ ఉండాలి అందుకే నిర్మలకు కార్పొరేషన్ పదవి ఇస్తున్నా అని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు. ఈమధ్య కాలంలో మున్సిపల్ అడ్మనిస్టేషన్ డైరెక్టర్ అండ్ కమిషనర్ శ్రీదేవి నీ కలిశాను.ఆమెకు రాజీవ్ పార్క్ కోసం 15 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.ఆమె అత్యవసర పనులు కోసం 3 కోట్లు ఇస్తా అనడం తో అందుకు తగ్గ ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. 3 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. 3 కోట్ల తో ఏ ఏ పనులు చేయాలో కన్సల్టెంట్, అర్చిటెక్ట్ ప్రతినిధులకు సూచించిన జగ్గారెడ్డి.పార్క్ లో పెరిగిన గడ్డి నీ తొలగించి లాండ్ స్కేప్ చేయండి.ఉన్న చెట్ల ను తొలగించకుండా పనులు



జరగాలి.కొత్త గ్రాస్, చిల్డ్రన్ పార్క్, లేటెస్ట్ గా ఏమి చేయు చ్చో చూడండి.కింద టైల్స్ కాకుండా, మందం ఉన్న తాండూర్ బండలు వేయండి. షో కోసం కాకుండా మన్నిక ఉండాలనీ సూచన. లైటింగ్ కూడా షో కోసం కాకుండా మన్నికైన వాం లైటింగ్ ఏర్పాటు చేయండి.పార్క్ లో ఎక్కువ వెలుతురు ఉండేలా హై మాస్ట్ లైట్స్, దగ్గర దగ్గర గా లైటింగ్ ఏర్పాటు చేయాలి.ఓల్టేజ్ ఎక్కువ గా ఉన్న లైట్స్ వాడాలి. వర్షం నీరు పార్క్‌లో నిలవకుండా ఉండాలి, వెంట వెంటనే బయటకు వెళ్ళాలి. చిల్డ్రన్ పార్క్‌లో ఒక ఫీట్ మేర ఫైన్ సాండ్ ఏర్పాటు చేయాలి.ఎంట్రెన్స్ లో రౌండ్ ఫౌంటేన్ ఉండాలి, అవి కూడా మన్నిక అయినవి, మంచి లేటెస్ట్ లైటింగ్‌తో ఏర్పాటు చేయాలి. మ్యూజికల్ ఫౌంటెన్ సైతం ఇప్పుడున్న లేటెస్ట్ డిజైన్‌తో ఏర్పాటు చేయండి. జెంట్స్, లేడీస్‌కు సెపరేట్‌గా 6 వాష్ రూం లు ఏర్పాటు చేయండి.రాజీవ్ పార్క్ చుట్టూ పది ఫీట్ల మేర ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.పార్క్ కు కొత్త ఆర్చ్ ఏర్పాటు చేయండి. కొత్త జిమ్ పరికరాలు ఏర్పాటు చేయండి, జిమ్ ఏర్పాటు చేసే దగ్గ ర పర్మినెంట్ ఫ్లోర్ ఏర్పాటు చేయాలి. వాచ్మెన్ రూం ఏర్పాటు చేయాలి. పార్క్‌లో సేద తీరేందుకు లేటెస్ట్ స్టోన్ బెంచ్ ఏర్పాటు చేయండి. కొత్త గా 160 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులకు సూచన. అక్టోబర్ నెలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన వుంటుంది. ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తాం, అక్టోబర్ 25 లో గా పనులు పూర్తి కావాలి. యుద్ధ ప్రాతిపదికన పొద్దున, రాత్రి రెండు పూటలా పనులు జరగాలి. సంగారెడ్డి ప్రజలకు రాజీవ్ పార్క్ అందుబాటు లో లేక, సరైన సౌకర్యాలు లేక పది సంవత్సరాలు దాటి పోయింది. పిల్లలు ఎంజాయ్ చేసేలా ఫౌంటేన్ ఉండాలి, సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఫౌంటేన్ లు వర్క్ మోడ్ లో ఉండాలి అని జగ్గారెడ్డి అన్నారు. 30న అర్చిటెకట్స్ డిజైన్ ఫైనల్ చేసేందుకు హైదరాబాద్‌లో కన్సల్టెంట్ ఆఫీస్‌లో సమావేశం జరుగుతుందని తెలిపారు.

# కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం

▶▶ మళ్ళీ కెసిఆర్ రావాలని ప్రజల ఆకాంక్ష

▶▶ నాడు సగర్వ స్వరాష్ట్రం.. నేడు సర్వఘోరంగా తెలంగాణ

▶▶ ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే

▶▶ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపాం

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు అసంతృప్తి

▶▶ మాజీ మంత్రి, ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు



మన తెలంగాణ/సిద్దిపేట అర్బన్ : కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని మళ్ళీ కెసిఆర్ రావాలని ప్రజల ఆకాంక్షిసంస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం నంగునూర్ మండలం, నాగరాజుపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి హరీష్ రావు కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానేనని కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు అసంతృప్తిగా ఉన్నందున మళ్ళీ కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ హయాంలో సాధించుకున్న స్వరాష్ట్రం లో సగర్వంగా చెప్పుకున్న తెలంగాణ నేడు కాంగ్రెస్ హయం లో సర్వ గోరంగా అయిందన్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరినవారిలో ప్రభాకర్, ఆహీగర్, ఇమామ్, హమీద్, జక్కిరెడ్డి, జీవన్ రెడ్డి తదితరులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

▶▶ ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలి


▶▶ జిల్లా కలెక్టర్ హైమావతి



మన తెలంగాణ/సిద్దిపేట అర్బన్ : జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగ వాతావరణం వెల్లి విరిసేలా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో ముస్తాబు చేయాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో బతుకమ్మ హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలు, గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రాంతాలు, బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైకులను ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపేలా పెయింటింగ్, షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ నిర్వహించి బహుమతులను అందజేయాలనీ, అన్ని ముఖ్య ప్రదేశాలలో సౌండ్ సిస్టం ద్వారా బతుకమ్మ పాటలను ప్లే చేయాలని, మహిళా రచయితలచే బతుకమ్మ ఉత్సవాలపై కథనాలు ప్రచురించాలని, అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం మేళాలను నిర్వహించాలని, గ్రామీణ క్రీడలను నిర్వహించాలని, మహిళలచే 5కే రన్, టు కే నిర్వహించాలని, కలెక్టరేట్ లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని, 30వ తారీకు సద్దుల బతుకమ్మ రోజు కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగులచే పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

– జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి



మన తెలంగాణ/సంగారెడ్డి బ్యూరో : సంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 దరఖాస్తులు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డి.ఆర్.ఓ పద్మజా రాణి కలిసి అర్జీదారుల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ...అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను పరిష్కరించడంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆమె ఆదేశించారు.

## అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం



మన తెలంగాణ/హుస్నాబాద్ : పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంను సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ సతీసమేతంగా సందర్శించి.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి.. కుంకుమ పూజ చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా అమ్మవారి ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నట్లు తెలిపారు. అంతకుముందు పట్టణ ఎల్లమ్మ ఆలయంకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులను ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు పరమేశ్వర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిత్తారి పద్మ రవీందర్, భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న సది, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, పెరుమాండ్ల నర్సాగౌడ్, మైదంశెట్టి వీరన్న తోపాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## నార్త్ ఈస్టర్న్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

NEDFi ISO 9001:2008

రిజిస్టర్డ్ ఆఫీస్: NEDFi హౌస్, జి.ఎస్. రోడ్, దిస్‌పూర్, గువహతి-781006

ఫోన్: +91 361 222 22 00, ఫ్యాక్స్: +91 361-2237733/ 2237734

SARFAESI చట్టం 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట చట్టముగా రెఫర్ చేయబడును) క్రింద

స్థిరాస్తుల అమ్మకం

**బయానా మరియు డాక్యుమెంట్ల దాఖలు ఆఖరి తేది, సమయం: 17.11.2025న సా॥ 4.00గం॥ల వరకు**

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసు ప్రకారం దిగువ ఆస్తి/లను నార్త్ ఈస్టర్న్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇకమీదట కార్పొరేషన్) యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకొని వాటిని దిగువ వివరించిన విధంగా దిగువ తెలిపిన బకాయిలు మరియు వర్తించు వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు మొదలగు వాటిని రాబట్టు కొనుటకు ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే, అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ లేని పద్ధతిన వాటిని విక్రయించే హక్కుతో దిగువ రుణ ఖాతాల కోసం బకాయిలు చెల్లించుటలో విఫలమైన మీదట దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొనుచూ సదరు ఆస్తులు అమ్మకం ద్వారా సదరు బకాయిలు వసూలు చేసుకొనుటకు ప్రతిపాదిస్తున్నారు. అమ్మకం వెబ్‌సైట్ వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకందారుచే నిర్వహించబడును.

ఇ-వేలానికి సంబంధించి వివరాలు దిగువ తెలుపబడినవి:

| ఖాతా పేరు | ఆస్తి వివరాలు | డిమాండ్ నోటీసు తేది/ రావలసిన బకాయి | రిజర్వు ధర | బయానా | కనీస బిడ్ పెంపుదల మొత్తం | ఇ-వేలం తేది/ సమయం | ఆస్తి తనిఖీ |
|---|---|---|---|---|---|---|---|
| మెస్సర్స్ సూర్యోదయ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ (I) ప్రైవేట్ లిమిటెడ్ (CIN No. U70102TG2008PTC062380) రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం. 45, 7-1-644, ఇఎస్ఐ హాస్పిటల్ దగ్గర, సుందర్ నగర్ కాలనీ, హైదరాబాద్ తెలంగాణ – 500038 | కొల్లేటరల్ :<br>(ఎ) "సియోరా హెల్త్ సిటీ ఫేజ్ - 1, జైనపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, బీబీనగర్ మం॥, యాదాద్రి భువనగిరి రెవెన్యూ జిల్లా, హైదరాబాద్, టి.ఎస్ వద్ద ఉన్న సర్వే నంబర్లు 224/పి, 225/పి, 256/పి & 257/పి లోని ప్లాట్ నంబర్లు 118, 119, 120, 123, 124 & 125ల క్రింద 860.37 చ.మీ.ల విస్తీర్ణం కలిగిన నివాస ఓపెన్ ప్లాట్ల సమానమైన తనఖా. ఆస్తి **శ్రీమతి బెజవాడ శైలజ** పేరు మీద ఉంది.<br>(బి) యాదాద్రి భువనగిరి రెవెన్యూ జిల్లాలోని బీబీనగర్ మండలం, జైనపల్లి గ్రామం & గ్రామ పంచాయతీ, **సియోరా హెల్త్ సిటీ, ఫేజ్ - 1లో** ఉన్న సర్వే నెంబర్లు 224/పి, 225/పి, 257/పి లోని ప్లాట్ నెంబర్లు 121, 122 & 126 క్రింద 686 చ.గ.లు లేదా 576.58 చ.మీ.ల నివాస ఖాళీ ప్లాట్ ఏరియా యొక్క సమానమైన తనఖా. ఆస్తి **శ్రీమతి బెజవాడ శైలజ** పేరు మీద ఉంది.<br>రెండు ప్లాట్ల సరిహద్దులు దిగువ తెలుపబడినవి :<br>**ప్లాట్ నెం. 118 విస్తీర్ణం 194 చ.గ.లు**<br>ఉత్తరం: ప్లాట్ నెం. 119<br>దక్షిణం: ప్లాట్ నెం. 117<br>తూర్పు: 30 అడుగుల విస్తీర్ణం గల రోడ్డు<br>పడమర: ప్లాట్ నెం. 125<br>**ప్లాట్ నెం. 119 విస్తీర్ణం 167 చ.గ.లు**<br>ఉత్తరం: ప్లాట్ నెం. 120<br>దక్షిణం: ప్లాట్ నెం. 118<br>తూర్పు: 30 అడుగుల విస్తీర్ణం గల రోడ్డు<br>పడమర: ప్లాట్ నెం. 124<br>**ప్లాట్ నెం. 120 విస్తీర్ణం 167 చ.గ.లు**<br>ఉత్తరం: ప్లాట్ నెం. 121<br>దక్షిణం: ప్లాట్ నెం. 119<br>తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు<br>పడమర: ప్లాట్ నెం. 123<br>**ప్లాట్ నెం. 121 విస్తీర్ణం 297 చ.గ.లు**<br>ఉత్తరం: పొరుగువారి భూమి<br>దక్షిణం: ప్లాట్ నెం. 120<br>తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు<br>పడమర: ప్లాట్ నెం. 122 & యుటిలిటీ ఏరియా<br>**ప్లాట్ నెం. 122 విస్తీర్ణం 222 చ.గ.లు**<br>ఉత్తరం: యుటిలిటీ ఏరియా<br>దక్షిణం: ప్లాట్ నెం. 123<br>తూర్పు: ప్లాట్ నెం. 121<br>పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు<br>**ప్లాట్ నెం. 123 విస్తీర్ణం 167 చ.గ.లు**<br>ఉత్తరం: ప్లాట్ నెం. 122<br>దక్షిణం: ప్లాట్ నెం. 124<br>తూర్పు: ప్లాట్ నెం. 120<br>పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు<br>**ప్లాట్ నెం. 124 విస్తీర్ణం 167 చ.గ.లు**<br>ఉత్తరం: ప్లాట్ నెం. 123<br>దక్షిణం: ప్లాట్ నెం. 125<br>తూర్పు: ప్లాట్ నెం. 119<br>పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు<br>**ప్లాట్ నెం. 125 విస్తీర్ణం 167 చ.గ.లు**<br>ఉత్తరం: ప్లాట్ నెం. 124<br>దక్షిణం: ప్లాట్ నెం. 126<br>తూర్పు: ప్లాట్ నెం. 118<br>పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు<br>**ప్లాట్ నెం. 126 విస్తీర్ణం 167 చ.గ.లు**<br>ఉత్తరం: ప్లాట్ నెం. 125<br>దక్షిణం: ప్లాట్ నెం. 127<br>తూర్పు: ప్లాట్ నెం. 118 & 117<br>పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు | 19.03.2025<br>12.05.2025<br>(బిజినెస్ స్టాండర్డ్ మరియు మన తెలంగాణలో డిమాండ్ నోటీసు ప్రచురించడమైనది)<br>19.03.2025 నాటికి **రూ. 5,58,27,707/- (రూపాయలు ఐదు కోట్ల యాభై ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల ఏడు మాత్రమే)** భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగీక ఖర్చులు మరియు వ్యయాలు మొదలగునవి అదనము | రూ. 1,71,50,000/- (రూపాయలు ఒక కోటి డెబ్బై ఒక్క లక్షల యాభై వేలు మాత్రమే) | రూ. 17,15,000/- (రూపాయలు పదిహేడు లక్షల పదిహేను వేలు మాత్రమే) | రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్షా మాత్రమే) | 24.11.2025 న ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు ప్రతిది 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో | **03.11.2025**<br>**12.11.2025**<br>మ॥ 1.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు |

ఇ-వేలం సంబంధిత వివరాలు దిగువ తెలుపబడినవి:

(1) ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే, అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ లేని పద్ధతిన ఇ-వేలం నిర్వహించబడుతుంది మరియు ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. కార్పొరేషన్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ద్వారా వెబ్ పోర్టల్ (https://sarfaesi.auctiontiger.net)లో మరియు Auctiontiger మొబైల్ యాప్‌లో కూడా వేలం నిర్వహించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులతో కూడిన ఇ-వేలం టెండర్ పత్రాలు https://sarfaesi.auctiontiger.netలో లభిస్తాయి. కాగోరు అర్హత కలిగిన బిడ్డర్లు ఇ-వేలం తేదీకి ముందు మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చు. అధీకృత అధికారి/ కార్పొరేషన్ లేదా మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఏదైనా ఇంటర్నెట్ నెట్‌వర్క్ వైఫల్యంకు బాధ్యత వహించరు మరియు ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనడానికి సాంకేతికంగా ఉండాలని హామీ ఇవ్వాలి.

(2) ఆన్‌లైన్‌లో బిడ్‌లను సమర్పించే ముందు, బయానా"RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఖాతా 10055610554, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, GMC బ్రాంచ్, భంగాగర్, IFSC Code. SBIN0007700 కు జమ చేయాలి. బయానాను నార్త్ ఈస్టర్న్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (NEDFi) పేరుతో గౌహతి వద్ద చెల్లించేలా పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా కూడా చెల్లించవచ్చు అది అస్సాంలోని గౌహతి వద్ద ఏదైనా జాతీయ లేదా షెడ్యూల్డ్ బ్యాంకు నుండి తీయాలి. బిడ్‌లో పాల్గొనడానికి లేఖతో పాటు ఈ దిగువ వాటిని సమర్పించాలి. అనగా i) NEFT/RTGS చలాన్ కాపీ ii) పాన్ కార్డ్ కాపీ iii) గుర్తింపు రుజువు (KYC) iv) చిరునామా రుజువు బిడ్డు దాఖలుకు ఆఖరి తేదీన లేదా సా॥ 4 గంటల లోపు మరియు మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) వద్ద వారి పేరును నమోదు చేసుకోవాలి. సంప్రదించు వ్యక్తి: రామ్ శర్మ, మొబైల్: 8000023297 \| ఫోన్ నం. 9265562818/9265562821/079-68136842/6869 ఇమెయిల్: ramprasad@auctiontiger.net & support@auctiontiger.net మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవచ్చును మరియు మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్-ఆక్షన్ టైగర్, బి-705, వాల్ స్ట్రీట్ - II, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజ్ దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్ - 380006 గుజరాత్ (ఇండియా) నుండి -వేలంపై శిక్షణ పొందవచ్చును. బయానా కోసం ఎటువంటి చెక్కులు అంగీకరించబడదు.

(3) విజయవంతమైన బిడ్డర్ యొక్క బయానా (EMD) పాక్షిక అమ్మకపు పరిగణన నిమిత్తం ఉంచబడుతుంది మరియు గెలుపొందని బిడ్డర్ యొక్క బయానా తిరిగి ఇవ్వబడుతుంది. బయానాకు ఎటువంటి వడ్డీ ఉండదు. గెలుపొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను ఇ-వేలం అమ్మకం ప్రక్రియ ముగిసిన వెంటనే చెల్లించాలి మరియు అమ్మకం ధరలో మిగిలిన 75%ను అమ్మకం జరిగిన 15వ రోజు లేదా అంతకు ముందు లేదా అధీకృత అధికారి యొక్క విచక్షన మేరకు వ్రాతపూర్వకంగా అంగీకరించిన పొడిగించిన వ్యవధిలోపు డిపాజిట్ చేయాలి. గెలుపొందిన బిడ్డర్ చెల్లింపులో విఫలమైతే, గెలుపొందిన బిడ్డర్ ఇప్పటికే జమ చేసిన మొత్తాన్ని జప్తు చేయబడును. మరియు ఆస్తిని తిరిగి వేలానికి ఉంచబడును మరియు విఫలమైన రుణగ్రహీతకు ఆస్తి/మొత్తానికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్/హక్కు ఉండదు. రూ. 50 లక్షలు (రూపాయలు యాభై లక్షలు) మరియు అంతకంటే ఎక్కువ అమ్మకపు రాబడుల కోసం, గెలుపొందిన బిడ్డర్ అమ్మకపు ఆదాయంపై 1% రేటు వంతున టిడిఎస్ చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్ యొక్క అసలు రసీదును కార్పొరేషన్‌కు సమర్పించాలి. వర్తించే విధంగా రవాణా, స్టాంప్ డ్యూటీ/ జిఎస్‌టి రిజిస్ట్రేషన్, ఛార్జీలు మొదలైన అన్ని ఛార్జీలను గెలుపొందిన బిడ్డర్ మాత్రమే భరించాలి.

(4) బిడ్‌ను దాఖలుకు ముందు ఆస్తి మరియు స్పెసిఫికేషన్ గురించి తనిఖీ చేసి తమను తాము సంతృప్తి పరచుకోవడం బిడ్డర్ల బాధ్యత. ఈ విషయంలో అధీకృత అధికారి అనుమతితో పైన పేర్కొన్న తేదీలలో ఆసక్తిగల బిడ్డర్లకు వేలంలో ఉంచిన ఆస్తి తనిఖీ అనుమతించబడుతుంది. తనిఖీ కోసం, ఆసక్తిగల బిడ్డర్లు కార్పొరేషన్ యొక్క అధీకృత ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెంట్ అధికారి శ్రీ నాగరాజు గొల్లపల్లి (మొబైల్ నెం. 9246888062), శ్రీ నరేందర్ (9133050546) ను సంప్రదించాలని కోరడమైనది.

(5) అధీకృత అధికారి అత్యధిక ఆఫర్ అంగీకరించుటకు కట్టుబడి లేరు. అధీకృత అధికారి ఏ కారణం తెలుపకుండా ఏదైనా లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించడానికి లేదా ఇ-వేలం అడ్జెర్న్ / వాయిదా వేయుటకు/ రద్దు చేయుటక సంపూర్ణ హక్కు కలిగిఉన్నారు. మరిన్ని వివరాల కోసం శ్రీ సత్యజిత్ నాథ్, అధీకృత అధికారి, నార్త్ ఈస్టర్న్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (NEDFi), NEDFi హౌస్, జిఎస్ రోడ్, డిస్పూర్, గౌహతి-781006ను ఏదైనా పని రోజున కార్యాలయ వేళలలో (ఫోన్ నెం. 98540-28205) ఇమెయిల్ ఐడి: satyajit@nedfi.com ను సంప్రదించవచ్చును.

(6) పైన తెలిపిన షెడ్యూల్‌లోని ఆస్తులకు సంబంధించి నిర్దేశించిన వివరాలను అధీకృత అధికారి/కార్పొరేషన్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినది. కానీ ఈ బహిరంగ ప్రకటనలో ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి అధీకృత అధికారి లేదా కార్పొరేషన్ బాధ్యత వహించరు.

(7) అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు ప్రస్తుత ఆస్తులపై వేరే ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయితే కాగోరు బిడ్డర్లు తాకట్టు రుణభారాలకు సంబంధించి వారి వేలానికి ఉంచిన ఆస్తుల టైటిల్ మరియు బిడ్ సమర్పించే ముందు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిల సంబంధించి స్వంత, స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఇ-వేలం ప్రకటన కార్పొరేషన్ యొక్క ఏదైనా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు దానిని ఏర్పరుస్తుందని భావించబడదు. కార్పొరేషన్‌కు తెలిసిన లేదా తెలియని అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్తు భారాలతో ఆస్తిని విక్రయిస్తున్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ఏదైనా థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. అమ్మకం SARFAESI చట్టం 2002 ప్రకారం సూచించబడిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది.

(8) బిడ్డర్లు తమ బిడ్లను దాఖలు మరియు ఇ-వేలంలో పాల్గొనే ముందు ఇ-వేలం యొక్క వెబ్ పోర్టల్: https://sarfaesi.auctiontiger.net పై లభించే ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు పరిశీలించాల్సిందిగా సూచించడమైనది.

**(9) సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలు గమనించాల్సిందిగా తనఖాదారులు/హామీదారులు/రుణగ్రహీతలను కోరడమైనది.**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన**

30 రోజులలోపు వారి బకాయిలు, అప్‌టూడేట్ వడ్డీ మరియు అనుబంధ ఖర్చులు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన పేర్కొన్న తేదీన ఈ అమ్మకాన్ని నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణాల యొక్క రుణగ్రహీత/హామీదారు/తనఖాదారుకు ఇది నోటీసు కూడా అవుతుంది.

ప్రదేశము: గౌహతి
తేది: 23.09.2025

అధీకృత అధికారి
NEDFi